క్లుప్తంగా

తాగునీటి సరఫరాకు చర్యలు



బోరును పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు అరుంధతి కాలనీకి తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్ తెలిపారు. కాలనీలో పది నెలలుగా నెలకొన్న తాగు నీటి సమస్యపై కన్నీటి కష్టాలు శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆయన కాలనీలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. స్వర్ణముఖి నదిలో బోరు వేసి తాగునీరు సరఫరా చేసేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. అప్పటి వరకు పెళ్లకూరులోని చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ప్రతి రోజూ ట్యాంకర్‌తో నీరు సరఫరా చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, ఏఈ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన నేతలు



డక్కిలి: వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని సోమవారం వెంకటగిరిలోని ఆయన నివాసంలో ఆ పార్టీ డక్కిలి మండల మాజీ కన్వీనర్ దువ్వూరు రవీంద్రారెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఐటీ వింగ్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి మునిరామ్‌రెడ్డి, మునిరెడ్డి, మురళీరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, రవిరెడ్డి కలిశారు. డక్కిలిలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

వైభవంగా రథోత్సవం



చిల్లకూరు: గూడూరులోని కోనేటి మిట్టలో వెలసిన కోదండరామాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజైన సోమవారం స్వామి వారి రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆదివారం రాత్రి స్వామి, అమ్మవారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు.

కాలువల్లో చెత్త తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

వాకాడు : వాకాడు దళితవాడలోని కాలువల్లో పేరుకుపోయిన మురుగును అధికారులు సోమవారం తొలగించారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దీనిపై కదలని మురుగు అన్న శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించారు. సిబ్బందితో కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. వైద్య సిబ్బంది కాలనీలో పర్యటించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

సమస్యలు పరిష్కరించాలని అంబేడ్కర్‌కు వినతి పత్రం

చిల్లకూరు: సమస్యలు పరిష్కరించాలని గూడూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేశారు. వారు సోమవారం ఆ సంఘం నాయకులు, సీఐటీ యూ నేతలతో కలిసి అధికారులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బీఆర్ అంబేడ్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కార్మికులను ప్రయివేటు ఏజెన్సీల కిందకు తీసుకువచ్చే ప్రకియను నిలిపివేయాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15, 16, 17 తేదీల్లో ధర్నాలు చేపట్టనున్నట్టు తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

కోట/నాయుడుపేట టౌన్/వెంకటగిరి రూరల్/రాపూరు: కోట, నాయుడుపేట, వెంకటగిరి, రాపూరు మండలాల్లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. వేసవిలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని కోట ఎస్ఎఫ్‌వో హరీష్, నాయుడుపేట, వెంకటగిరి, రాపూరు అగ్నిమాపకశాఖ అధికారులు రమణయ్య, ఆదినారాయణ, కుప్పయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ వంట చేసే సమయంలో మహిళలు గ్యాస్ లీకైనప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు.

మహిళకు బెదిరింపులు

గూడూరు రూరల్ : స్థలం వివాదం నేపథ్యంలో చంపుతామని ఇద్దరు వ్యక్తులు బెదిరించినట్టు ఒక మహిళ సోమవారం 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. నెర్నూరుకు చెందిన కొండూరు పుల్లంరాజు భార్య నాగరత్నమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంది. గూడూరుకు చెందిన రామచంద్రరాజు, కృష్ణంరాజు దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించి ఆమెను బెదిరించారు. టెంకాయ చెట్లను నరికేశారు. ఎస్ఐ మనోజ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కోటలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



తడలో..



దొరవారిసత్రంలో...



పెళ్లకూరులో..



సైదాపురంలో ..



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశంతో పాటు బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు.

- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్
- అంబేడ్కర్ ఆశయాలు జగనన్నతోనే సాధ్యం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కిలివేటి సంజీవయ్య

కోటలో..

కోట: స్థానిక ఆర్టీసీ సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాముల సురేంద్ర, రాధాక్రిష్ణారెడ్డి, జెడ్పీటీసీ కోటయ్య, సాయిరెడ్డి, ప్రసాద్‌గౌడ్, రాజారెడ్డి, రామచంద్రారెడ్డి, జగదీష్, నాగరాజు, రమణయ్య, హరీష్‌రెడ్డి, శశిరెడ్డి, పరంధామరెడ్డి పాల్గొన్నారు.

తడలో..

తడ: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తడకండ్రిగ బజారులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసిన నివాళులర్పించారు. నత్తం శ్రీనివాసులు, రాజ్‌కుమార్, ఆర్‌కే సుందర్‌రెడ్డి, తుమ్మిని కోదండం, సుందర్‌రావు, అహ్మద్ హుస్సేన్, ఏజే మురుగన్‌రెడ్డి, వరాలబాబు, సుబ్బారావు, మణి, జేడీ రాజు, గురుస్వామి, ప్రశాంత్, సాయి, అయ్యప్ప పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఓజిలి బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎస్ఐ కె.స్వప్న అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ యూత్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: మండలంలో అంబేడ్కర్ జయంతిని నాయకులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. కేపీపీ కండ్రిగలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరు రాహుల్‌రెడ్డి అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిరాజ, ఉషా, దయాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రసాద్, రాజగోపాల్, చిరంజీవి, జకరయ్య, శంకర్, పాండురంగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు:మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పెళ్లకూరులో జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఎంఈవో శంకరయ్య, నెలబల్లి సచివాలయంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, అక్కగారిపేటలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. యాగాని బెన్ని, పోలయ్య, వెంకటేశ్వర్లు, జాకబ్, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

సైదాపురం, కలువాయిలో..

సైదాపురం: సైదాపురం, కలువాయి మండలాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సైదాపురం సర్పంచ్ శారదమ్మ ,గోకులవనం సర్పంచ్ రమాదేవి, కార్యదర్శి శశిఇంద్రాణి, ఎస్ఐ సుమన్, నాయకులు ప్రసాద్, పెంచలయ్య పాల్గొన్నారు.

డక్కిలిలో..

డక్కిలి: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోను రాజశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో కమ్మపల్లి రోడ్డు సెంటర్‌లో అంబేడ్కర్ జయంతిని జరుపుకున్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నల్లాయగారిపాళెం, అంబేడ్కర్ గురుకుల కళాశాలలో విగ్రహాలను ఆవిష్కరించారు. అలాగే తమ్మినపట్నం, ఏరూరు, చింతవరం, అంకులపాటూరు, తిక్కవరం, తిమ్మనగారిపాళెం, చిల్లకూరు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిల్లకూరులోని గురుకుల కళాశాలలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు : మండలంలోని వాకాడు, బాలిరెడ్డిపాళెం, గొల్లపాళెం, బుర్లవారిపాళెం, తూపిలి, కల్లూరు కొత్తపాళెం, వాలమేడు, వైట్‌కుప్పం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిట్టమూరులో..

చిట్టమూరు : మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన బాలరామయ్య అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి ఊరేగించారు.

బాలాయపల్లిలో..

బాలాయపల్లి(సైదాపురం) : బాలాయపల్లిలో ప్రముఖ న్యాయవాది పెట్లూరు రాంప్రసాద్, నాగయ్య, పీఎంఆర్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెట్లూరు హరి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం, షార్ ఎంప్లాయీస్ అసోసియేషన్, షార్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే అంబేడ్కర్ ధర్మపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యరబోతు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ల చిన్న ఆధ్వర్యంలో సూళ్లూరులో అంబేడ్కర్ మందిరం వద్ద వున్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూళ్లూరుపేట రూరల్ మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ ఎస్.వి నరసింహారావు, ఆర్ఐ రాజగోపాల్, ఎంపీడీవో మురళీకృష్ణ, కేసీఎస్‌గుంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జెట్టి దేవసేనమ్మ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గూడూరులో..

గూడూరు రూరల్ : గూడూరులో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాన్, రూపేష్‌రెడ్డి, అన్నం మురళి, బట్టా గోపియాదవ్, దయాకర్, జలీల్, సర్వేపల్లి శీనయ్య, కిరణ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ క్రిస్టియానా జేమ్స్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నివాళులర్పించారు.

అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలి

నాయుడుపేట టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో వైఎస్ జగన్ పరిపాలన సాగించారని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. నాయుడుపేటలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య మాట్లాడుతూ జగనన్న తన హయాంలో పేదల విద్యతో పాటు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. అరాచకాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. ఇకనైనా రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేయాలని హితవుపలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, పార్టీ నాయకులు కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్, తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కాళహస్తి భావన్ అనుదీప్, షబ్బీర్, పాదర్తి హరినాథ్‌రెడ్డి, కటకం జయరామయ్య, గంధవల్లి సిద్దయ్య, పాపాడి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, రాము, పేట చంద్రారెడ్డి, ముత్యాలరెడ్డి, కళాచంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశా చెంచు కృష్ణయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

వెంకటగిరి రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంబేడ్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ ఆరోపించారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విజయవాడలో 206 అడుగుల ఎత్తులో అంబేడ్కర్ విగ్రహాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం శిలాఫలకంపై ఉన్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేరును తొలగించిందని విమర్శించారు. అధికారం అండతో శిలాఫలకాల్లో పేర్లు తొలగించగలుగుతారేమోగాని ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని తొలగించలేరని స్పష్టం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, విప్ పూజారి లక్ష్మి, వైస్ చైర్మన్ చింతపట్ల ఉమామహేశ్వరి, పార్టీ జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, వెంకటగిరి రూరల్, డక్కిలి మండల అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చింతల శ్రీనివాసులురెడ్డి, పూజారి శ్రీనివాసులు, దశరథరామిరెడ్డి, మల్లిరెడ్డి, రమేష్‌రెడ్డి, యస్థాని, పంజాం ధనుంజయ, కృష్ణయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేదురుమల్లి



మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్మన్ నక్కాభానుప్రియ, మున్సిపల్ అధికారులు.



వాకాడులో..



చిట్టమూరులో..



సూళ్లూరుపేట షార్‌లో..

దేవుని వెల్లంపల్లికి పోటెత్తిన భక్తులు



శివ పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి, అమ్మవార్ల కల్యాణానికి హాజరైన భక్తులు

డక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లిలో వెలసిన స్తంభాలగిరీశ్వరయ్యస్వామి తిరునాళ్ల ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు సోమవారం ఉదయం గిరిజనులు వారి సంప్రదాయం ప్రకారం శివపార్వతులకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. గణపతి పూజ, కలశస్థాపన, నవగ్రహ హోమం, పూర్ణాహుతి చేశారు. అనంతరం స్వామి వారి చిత్ర పటాన్ని ఊరేగించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. మహిళలు కోనేరులో స్నానమాచరించి స్వామి ఎదుట వరపడ్డారు. రాత్రి వేలాది మంది భక్తులు సమక్షంలో శివపార్వతులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సింధు దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ఈవో శ్రీనివాసులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ అధికారులు వెంకటగిరి, రాపూరు డిపోలు నుంచి ప్రత్యేక బస్సులు నడిపారు. గూడూరు డీఎస్పీ గీతాకుమారి, వెంకటగిరి సీఐ ఏవీ రమణ పర్యవేక్షణలో ఎస్ఐ శివశంకర్ బందోబస్తు నిర్వహించారు. ఆలయ మాజీ చైర్మన్ నర్రావుల ప్రకాశం నాయుడు, ఆయన సతీమణి మల్లీశ్వరి, మాజీ జెడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులు

నాయకులకు పరామర్శ

రాగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కిలివేటి



నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేదురుమల్లి



సుగుణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ గురుమూర్తి



ఓజిలి: మండలంలోని సగుటూరు పంచాయతీ వీర్లగునపాడుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చింతలబోయిన రామ్మోహన్ అన్న భార్య రాగమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సోమవారం గ్రామానికి చేరుకుని రామ్మోహన్‌ను పరామర్శించారు.

ఎంపీ పరామర్శ

బాలాయపల్లి(సైదాపురం)/వెంకటగిరి రూరల్/గూడూరు రూరల్ : వెంకటగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి తల్లి సుగుణమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ క్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి సోమవారం గ్రామానికి చేరుకుని సుగుణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి, వెందోటి మనోహర్‌రెడ్డి, బాలాయపల్లి మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి పరామర్శించారు. అలాగే వెంకటగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య కుటుంబాన్ని తిరుపతి ఎంపీ గురుమూర్తి , నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సోమవారం రాత్రి పరామర్శించారు. బాలయ్య తల్లి నరసమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ క్రమంలో పెరియవరంలోని బాలయ్య ఇంటికి వెళ్లి నరసమ్మ చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గూడూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి తల్లి మస్తానమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ గూడూరు రూరల్ తిప్పవరప్పాడుకు చేరుకుని వారిని పరామర్శించారు.



నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ గురుమూర్తి



మస్తానమ్మను పరామర్శిస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

ఉపాధి పనుల్లో అవకతవకలు

కలువాయి(సైదాపురం): కలువాయి మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో మేట్లు అవినీతికి పాల్పడుతున్నారు. పలు ప్రాంతాల్లో సోమవారం పనుల్లో పాల్గొన్న కూలీల సంఖ్యకు మస్టర్లలో నమోదు చేసిన సంఖ్యకు వ్యత్యాసం కనిపించింది. కుల్లూరులో కొత్తూరు సుబ్బారాయుడు పొలం నుంచి బాసయ్య పొలం సమీపంలోని పంట కాలువ పూడికతీత పనులు (వర్క్ ఐడీ 19185010215075) చేపట్టారు. ఇందులో ఏడుగురు కూలీలు పాల్గొన్నారు. మస్టర్‌లో (మస్టర్ నంబర్ 543) 20 మంది పాల్గొన్నట్టు నమోదు చేశారు. అందుకు గాను 544, 545 మస్టర్లు జోడించారు. ఒక పనినే రెండు ఫొటోలు తీసి 20 మంది పని చేసినట్లు చూపించారు. మండలంలోని దాచూరులో డిసిల్టింగ్ పర్కులేషన్ ట్యాంక్‌కు సంబంధించిన పనులు (వర్క్ ఐడీలు 9999005189091, 9999005189093) చేపట్టారు. దీనికి 10 మస్టర్లు నమోదు చేసి 37 మంది కూలీలు పనిచేసినట్టు పేర్కొన్నారు. అక్కడ 12 మంది మాత్రమే పనిచేశారు. అలాగే మరొక వర్క్ ఐడీ 1710385ని సృష్టించి ఫీడర్ కాలువ పనులు చేయకపోయినా పనిచేసినట్టు చూపుతున్నారు. ఉన్నతాధికారులు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఏపీవో సునీల్ వివరణ ఇస్తూ కొలతలు ప్రకారం పనులు చేస్తేనే కూలీలు ఇస్తామన్నారు. బినామీ మస్టర్లు వేస్తే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో మస్టర్ వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు.

కనుల పండువగా సంగమేశ్వరుని కల్యాణం



గూడలిలో సంగమేశ్వరుని కల్యాణం



ఆలయ ప్రాంగణంలో పెళ్లి చేసుకుంటున్న జంటలు

కోట: మండలంలోని గూడలిలో సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కామాక్షిదేవి, సంగమేశ్వర స్వామి కల్యాణాన్ని కనుల పండువగా చేపట్టారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి గజ వాహనంపై కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాత్రి విమానోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈవో శశాంక్ పర్యవేక్షించారు.

కలువాయిలో గాలీవాన

కలువాయి(సైదాపురం) : కలువాయి మండలంలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కోటూరుపల్లి, వీఆర్‌పేట, కుల్లూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు స్తంభాలను సరిచేస్తున్నారు. పలు గ్రామాల్లో వరి పంట, నిమ్మ, మామిడి పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు.